స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 19 9-5-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

స్మైల్
సూపర్ స్పెషాలిటీ
ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర, రామ్మూర్తి నగర్, నెల్లూరు - 524003.
◆ కేవలం ఒకే ఒక్క రోజులో స్మైల్ డిజైనింగ్
◆ ఒక్క రోజులో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట
◆ ఒక్కరోజులో Teeth Whitening
◆ ఒక్కరోజులో పళ్ళ సెట్లు అమర్చుట
Ph: 0861 : 2330949, 2344693, 9246434447



a ... hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# పార్టీలకు ప్రాణపదంగా మారిన ఉపఎన్నికలు!

రాష్ట్ర రాజకీయాలన్నీ ఉపఎన్నికల మీద కేంద్రీకృతమైనాయి. టిఆర్ఎస్ రాజీనామాలు చేసిన 16 ఎమ్మెల్యే స్థానాలు, 4 ఎమ్పీ స్థానాలు అన్ని పార్టీల రాజకీయ భవిష్యత్తుకు ప్రాణప్రదంగా మారాయి. రాజకీయ వ్యూహ రచనల్లో కెసిఆర్ ఎంత ఘనాపాటో మరొకసారి నిరూపించాయి ఉపఎన్నికలు. వీటిలో గెలిచిన వారికే రాజకీయ భవిష్యత్తు. ఓడితే శంకరగిరి మాన్యాలు పట్టి పోక తప్పదు. కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్‌లు మూడింటి పరిస్థితి అంతే. అటో ఇటో నిర్ణయమై పోతుంది. అందుకే అన్ని పార్టీలలోను వీటిపట్ల అంత ఆదుర్దా, భయం, దిగులు, గుబులు, ఆరాటం, పోరాటం.

## ఓటమి జపం

కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మరీ అడకత్తెరలో పోక చెక్క చందంగా వుంది. శల్యసారథ్యం ఎక్కువై పోయింది. కాంగ్రెస్ నేతలే, తమ పార్టీ ఓడి పోవాలని కోరుకొంటున్నారు, కుట్రలు పన్నుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దూకుడుకు కళ్లెం వేయాలంటే ఇంతకంటే మంచి అవకాశం రాదన్నది కాంగ్రెస్ నేతల అభిప్రాయం. తెలంగాణా సీనియర్‌లైతే ఆ మాట బహిరంగంగానే మాట్లాడుతున్నారు. గాంధీ భవన్ వీరికి వేదికగా మారింది. ఉప ఎన్నికలు పార్టీ సమస్య కాదని, ఇది ముఖ్యమంత్రి వ్యక్తిగత సమస్య అని స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల ప్రభావం మొత్తాన్ని ఆ కోణంలోకి తిప్పడానికి ప్రయత్నిస్తున్నారు.

## మాటలొద్దు, ఓట్లు కావాలి!

వైఎస్‌కు ఈ సంగతి బాగా తెలుసు. ఎన్నికలలో ఓటమి తన రాజకీయ భవితవ్యానికి పెద్ద పితలాటకం అవుతుందని తెలియనంత అమాయకుడేమీ కాదు. అందుకే ఆయన అన్ని పనులూ మాని, దీనిపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. తెలంగాణా సీనియర్ల వల్ల తనకు అపకారం జరుగుతుందన్న నిజం కూడా ఆయనకు ఒకరు చెప్పవలసిన అవసరం లేదు. ఈ ప్రతి బంధకాలను ఎదుర్కోవడానికి తన వంతు ప్రయత్నాలు తాను చేసుకొంటున్నాడు.

## ఒక్కొక్కరిది ఒక్కో వ్యూహం

ఆయన దగ్గరున్న ప్రధాన అస్త్రాలు రెండు- మొదటిది ఎన్నికల ఖర్చుకు ఎంతైనా వెదజల్లగలిగే సామర్థ్యం; రెండవది, తన దగ్గర పనిపాటకు వచ్చే దిగువశ్రేణి నాయకులపై వత్తిడి పెంచడం. ఈ నాలుగేళ్లలో తెలంగాణా ప్రాంతం నుంచి తన వద్దకు వచ్చి పనులు చేయించుక వెళ్లిన చిన్నా చితకా కాంగ్రెస్ వాదులందరినీ పిలిపిస్తున్నారు. తెల్లవారకముందే వారి ఇళ్లలో ఫోన్లు మోగుతున్నాయి. సెంటిమెంట్, గింటిమెంట్ అంటే-కుదరదు, మీ స్వంత పరిచయాలు, బంధుత్వాలు, పలుకుబడులు వాడి మీ ప్రాంతంలో, మీ స్వంత పోలింగ్ బూతులలో కాంగ్రెస్‌కు ఓట్లు వేయించి తీరవలసిందే. అందుకు ఏమైనా చేయండి. రిగ్గింగ్ చేస్తామన్నా, పోలీసులను, అధికారులను మీకు అండగా నిలుపుతాను. నాకు మాటలు వద్దు, ఓట్లు కావాలి, అని తెగేసి చెప్తున్నారాయన.

## తెలంగాణా కావాలో వద్దో తేల్చుకోండి

టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రచారంలో కూడా తెలివిగా వ్యవహారం చేస్తున్నాడు. తన రాజీనామాల వ్యూహం రెండు వైపులా పదునున్న కత్తి వంటిదని ఆయనకు తెలుసు. అధిక స్థానాలు గెలిస్తేనే టిఆర్ఎస్ వునికి నిలుస్తుంది. సంఖ్య సగం కంటే తగ్గితే, తన పార్టీయే కాదు, మొత్తం తెలంగాణా ఉద్యమమే అంతరించిపోతుంది. ప్రచారంలో కాంగ్రెస్‌తో ఢీ కొనడం తన తరం కాదని ఆయనకు బాగా తెలుసు. అంత డబ్బు తన వద్ద లేదు. అంత అధికార బలం కూడా లేదు. అందువల్లే ఈ ఎన్నికల వల్ల నాకు వచ్చేది లేదు; పోయేది లేదు; తెలంగాణా కావాలి అనుకుంటే ఓట్లు వేయండి; వద్దు అనుకుంటే మానండి అని ప్రజలకు తేల్చి చెప్తేస్తు

తొరవ 14వ పేజీలో

SANKAR
Auto Mall
TAFE
SKF
GLEESON
Your's Sankar 98490 48384
Opp : Town Hall, Nellore.

ప్రభవ
ఫోన్: 2323167, 2329567

అక్షయ తృతీయ ఆఫర్
మీరు కొనుగోలు చేసిన రోజు నుంచి
అక్షయతృతీయ రోజు వరకు గల
బంగారం ధరలో ఏది తక్కువగా ఉంటే
ఆ ధరనే నిర్ణయించి తేడాగల మొత్తాన్ని
అక్షయ తృతీయ తరువాత తిరిగి
మే 9న వాపసు (క్యాష్ బ్యాక్) పొందండి.
1/2Kg బంగారు వర్షం
అక్షయ తృతీయ సందర్భంగా
8-5-08 గురువారం
ఉ. 6-00 గంటలకే షోరూమ్ తెరవబడును.
శాంతిలాల్ & సన్స్ జ్యూయలర్స్
బంగారం ధరలో తగ్గిన ధరను తిరిగి పొందే సువర్ణావకాశము!!!
అక్షయ తృతీయ లక్ష్మీ కాసులు
ప్రత్యేక కౌంటర్లలో లభించును.
భారతదేశంలోనే మరెవ్వరు ఇవ్వలేని ఛాలెంజ్ ధరలతో పాటు
సాదా బంగారు ఆభరణాలపై తయారీ కూలీ లేదు.
కెంపులు, పచ్చలు, జర్కాన్స్, యాంటిక్ ఆభరణాలపై 75/- రూ. తగ్గింపు
తరుగు కేవలం 10% మాత్రమే
డైమండ్స్ పై 8.5% తగ్గింపు





మే 10వ తేదీ 1/2 Kg బంగారు వర్షం
గౌరవనీయులు శ్రీ కె.వి. రత్నం గారిచే
మెగా బంపర్ డ్రా తీయబడును.
మార్జిన్ ఫ్రీ షాప్
అక్షయతృతీయకు శాంతిలాల్ & సన్స్ జ్యూయలర్స్ బంగారు ఆభరణాలతో లక్ష్మిదేవిని మీ ఇంటికి ఆహ్వానించండి.
SHANTILAL & SONS JEWELLERS
DIAMONDS • GOLD • SILVER
100% BIS CERTIFIED 916 HALLMARK
Jewel Junction, Achari Street,
Nellore - 524 003 (A.P)
Ph.: 0861 - 6611777, 2328185
e-mail:sl_sons@rediffmail.com

అక్షయ తృతీయ స్పెషల్ ఆఫర్
సవరకు రూ॥ 600/- తగ్గింపు
గ్రాముకు రూ॥ 75/- తగ్గింపు
డైమండ్స్‌పై 10% తగ్గింపు
65 సవర్ల బంగారు బహుమతులు
మీ సొంతం చేసుకోండి. ప్రతి రూ॥4000/-
కొనుగోలుపై ఒక లక్కీడ్రా కూపన్ పొందండి
డైలీ డ్రా నందు ప్రతిరోజు ఒక లక్కీ విజేతకు
2 సవర్ల బంగారు నక్లెస్ బహుమతి. మే 11న జరుగు
బంపర్ డ్రాలో 25 సవర్ల వడ్డాణం బహుమతిగా గెలుచుకోండి
గోల్డ్ ప్యాలెస్
100% BIS 916 HALLMARK SHOW ROOM
రాజ్ రాజేంద్ర టవర్స్, 23/971-1, ఆచారివీధి,
హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ సెంటర్, నెల్లూరు.
ఈ అవకాశం మే 11 వరకు మాత్రమే.... త్వరపడండి.

## ఆత్మకూరులో దేశం హ్యాపీ!

'మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా ఆత్మకూరులో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. సహజంగానే ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టిన చంద్రబాబు ఆత్మకూరులో స్థానిక సమస్యలపై మాట్లాడదంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### చంద్రబాబు పర్యటన విజయవంతంతో...

పట్టణంలో నలభై వేల జనాభా, ఇరవై వేల ఓట్లుంటే పది రోజులకు ఒకసారి త్రాగునీరు అందడం ప్రభుత్వ పని తీరుకు నిదర్శనం అన్నారు.. ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ కూడా అస్తవ్యస్తంగా వున్నాయని అంటూ స్థానికంగా ప్రజలు ఇన్ని సమస్యలు ఎదుర్కొంటుంటే జిల్లా మంత్రులుగా వున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి, ఆనం రామనారాయణరెడ్డిలు ఏమి చేస్తున్నారని విమ

తొరవ 14వ పేజీలో




నెల్లూరులో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన మేడే ప్రదర్శన.

## మెట్ట ప్రాంతీయుల్లో ఆనందం!

ఉదయగిరి నియోజక వర్గ ప్రజల కలైనటువంటి సీతారాంసాగర్ ప్రాజెక్టుకు ఎట్టకేలకు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి శంఖుస్థాపన చేయదంతో ఈ ప్రాంత ప్రజల ఆనందానికి అవధుల్లేవు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో సభాస్థలి జన సముద్రంగా మారింది. శంఖుస్థాపన అనంతరం ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. పేద ప్రజలకు తమ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించి చెప్పదంతో చప్పట్లతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. సీతారాంసాగర్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన, ఆరోగ్యశ్రీని సిఎం ప్రారంభించదంతో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. తాను కడప జిల్లా

### సీతారాంసాగర్ శంకుస్థాపనతో...

అల్లుడినైనందున అల్లుడికి ఇచ్చిన కానుకగా సీతారాంసాగర్‌ను భావిస్తానని చెప్పడంతో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డితో సహా సభలోని వారంతా పగలబడి నవ్వారు. ముఖ్యమంత్రి మాత్రం తన ప్రసంగం చివరలో ఇందిరమ్మ రాజ్యం - ఇంటింట సౌభాగ్యం అని చెప్పడం కొసమెరుపు. మరోవైపు ఈ కార్యక్రమాల సందర్భంగా మాదాల జానకిరాం పేరుతో మెట్ట రైతులకు నాగార్జున సాగర్ నీళ్ల అందించాలంటూ ప్రదర్శించిన పోస్టర్లలో నెహ్రూ, ఇందిరాగాంధీ బొమ్మలుండడం చర్చనీయాంశమైంది. బొందల రఘురామిరెడ్డి సైతం తన వల్లే సీతారాంసాగర్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన జరిగిందని అర్థం వచ్చేలా కరపత్రాలు ముద్రించి పంచారు.

## అన్నవరంలో పేకాట జోరు

జలదంకి మండలం అన్నవరం గ్రామంలో పేకాట జోరుగా సాగుతుంది. గ్రామంలోని ముస్లిం షైదార్జి కాలనీలో జరుగుతున్న ఈ పేకాట స్థావరానికి పోలీసుల మద్దతు వుండడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వాహనాలు వేసుకొని వచ్చి పేకాట ఆడుతుండడంతో ఆ గ్రామమంతా పేకాటరాయుళ్లతో నిండి వుంటున్నది. పేకాట స్థావరానికి సమీపం

### సహకరిస్తున్న పోలీసు

లోనే మద్యం షాపు వుండడంతో పేకాటరాయుళ్లు, తాగుబోతులతో ఆ ప్రాంతమంతా నిండి వుండడంతో గ్రామంలోని మహిళలు రాకపోకలు సాగించాలంటేనే భయపడి పోతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పేకాట నిర్వాహకుల వద్ద లంచాలు బొక్కి ఫిర్యాదుదారుల మీదే ప్రతాపాన్ని చూపిస్తుండడంతో ఎవ్వరూ కిక్కురుమనలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు.



నెల్లూరీయుడు విఆర్ కాలేజి కమిటీ సభ్యులు స్వర్గీయ గట్టుపల్లి సుబ్రహ్మణ్యం మనుమరాలు సమత, హైదరాబాద్ వాస్తవ్యులు కట్టమూరి రామలింగం కుమారుడు పవన్‌కుమార్‌ల వివాహం ఏప్రెల్ 27తేదీ నెల్లూరు ఎ.ఎల్.రావు కళ్యాణమండపంలో ఘనంగా జరిగింది.




నెల్లూరు రంగనాయకులపేటవాసి, తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రి మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ అల్లాడిమోహన్‌కు హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఏ.పి.సైంటిస్ట్ అవార్డు 2008ని ప్రదానం చేస్తున్న నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ పూర్వ సంచాలకులు బి.ఎల్.దీక్షితులు.

## కంచే చేను మేసింది!

సావాసం వల్ల వారు వీరు, వీరు వారు అవుతారని పెద్దల మాట. కానీ దొంగలకు ప్రసిద్ధి చెందిన కప్పరాళ్లతిప్ప ప్రాంతం అవడం వల్లనో ఏమో పోస్టాఫీసు సిబ్బంది దొంగలుగా మారుతున్నారు. బిట్రగుంట పోస్టాఫీసులో పనిచేసే క్లర్కు సౌధామిని కప్పరాళ్లతిప్ప దొంగలకు ఏమాత్రం తీసిపోని విధంగా, చోర కళలో రెండాకులు ఎక్కువ చదివినట్లు వుంది. ఆర్‌డి డిపాజిటర్ల నుంచి రెండు లక్షల రూపాయలకు పైగా వసూలు చేసి స్వాహా చేసింది. డూప్లికేట్ రశీదుల్లో నగదు మొత్తం వ్రాయకుండా ఇస్తుండడంతో బండారం బట్టబయలైంది. ప్రస్తుతం ఎస్‌ఓలో వున్న ఖాతాలను కంప్యూటరీకరించడానికి కావలికి చెందిన పోస్టల్ ఉన్నతాధికార్లు రమణయ్య, శ్రీనివాసులు, వచ్చి రికార్డులను తనిఖీచేసే సమయంలో రెండు లక్షల రూపాయల స్వాహావర్వం బయట పడింది. విషయం తెలుసుకొన్న డిపాజిటర్లు హడలిపోతున్నారు. సబ్ పోస్టుమాస్టర్ సుబ్బారావు మాత్రం కాల పరిమితి ముగిసిన డిపాజిటర్లకు పైకం చెల్లిస్తామని, అవినీతికి పాల్పడ్డ గుమస్తాపై నిదానంగా చర్యలు తీసుకొంటామని చెబుతున్నారు. అధికార్లు మరింతగా దృష్టిసారిస్తే పోస్టల్ శాఖలో ఇలాంటి బండారాలు మరింతగా బట్టబయలవడం ఖాయం.




నెల్లూరు జేమ్స్ గార్డెన్‌లోని జడ్‌ఎస్‌ఆర్ స్కూల్ వార్షికోత్సవంలో పిల్లలకు బహుమతులు పంచుతున్న నగర డిఎస్పీ పద్మనాగేశ్వరరావు, స్కూల్ కరస్పాండెంట్ జడ్.శ్రీనివాసులురెడ్డి.

## ఈ తహశీల్దార్ వద్దు బాబోయ్!

తహశీల్దార్ వేధింపుల నుంచి తమను రక్షించాలని కోరుతూ తోటపల్లి గూడూరు మండలంలోని పలు ప్రాంతాల మహిళలు ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డికి మొరపెట్టుకున్నారు. ప్రభాకర్‌రెడ్డి ఇటీవల నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా పాపిరెడ్డిపాళెంకు చెందిన మహిళలు తహశీల్దార్ అరాచకాలను ఏకరవు పెట్టారు. చక్కెర కార్డుల కోసం దరఖాస్తు చేసుకొంటే తహశీల్దార్ వాటిని విసిరికొట్టి దిక్కున్న చోట చెప్పుకోమన్నారని వాపోయారు. మహిళల ఆగ్రహాన్ని గమనించిన ఆదాల ప్రజలకు సేవ చేయని తహశీల్దార్‌ను సాగనంపుతాం అనడంతో చప్పట్ల మ్రోత మోగింది. ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారని తెలుసుకొన్న తహశీల్దార్ అగ్గిమీద గుగ్గిలమైంది. నా మీదే ఎమ్మెల్యేకు చెబుతారా ఎంత ధైర్యం మీకు, నా తడాఖా చూపిస్తానంటూ చిందులు వేస్తున్నదని పాపిరెడ్డిపాళెం మహిళలు వాపోతున్నారు. ఎమ్మెల్యే సాగనంపుతానన్నప్పుడు చప్పట్లు కొట్టిన వారి పేర్లను కనుగొనమని సిబ్బందిని ఆదేశించిందని తెలియదంతో ఆమె వేధింపులు తారాస్థాయికి చేరుకొన్నాయని మండలంలోని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. రేషన్ షాపు డీలర్ల నుంచి నెల మామూళ్లు,

తొరవ 14వ పేజీలో

# కొండ చిలువతో ముద్దు ముచ్చట



భారీగా శరీరం పెరిగిపోయిన హీరోయిన్ నమితకు తమిళంలో చిత్రాలు ఏమాత్రం తగ్గడం లేదు. ఇటీవల ఓ తమిళ సినిమా షూటింగ్‌లో కొండచిలువను మెడలో వేసుకొని డ్యాన్స్ చేసింది నమిత. మొదట్లో ఆ పామును చూసి భయపడిందట. తర్వాత కొంచెం కొంచెంగా అలవాటు చేసుకొని దానిని మచ్చిక చేసుకొంది. షూటింగ్ పూర్తయ్యాక కూడా ఆమె ఆ కొండ చిలువను వదలి పెట్టలేదు. దానితో కాసేపు ఆడుకొంది. మరింత ముందుకెళ్లి దానికి ముద్దులు పెట్టింది. ఈ వ్యవహారాన్ని చూసిన యూనిట్ సభ్యులు కొండ చిలువకు లభించిన అదృష్టానికి కుళ్లుకున్నారు. ఏదిఏమైనా నమిత ధైర్యాన్ని అందరూ మెచ్చుకున్నారు.





# ఐ యామ్ హ్యాపీ!

యోగా మాస్టర్ భరత్ ఠాగూర్‌ను పెళ్లాడిన హీరోయిన్ భూమిక హైదరాబాద్‌లోనే కాపురం పెట్టింది. సినిమాల్లోనూ నటిస్తుంది. మళ్లీవుప్పు షూటింగ్ గ్యాప్‌లో తన కొత్త కాపురం గూర్చి చెప్పుకొచ్చింది. ముందుగా ఊహించుకొన్నట్లు ఆనందంగా వున్నాను. నా ప్రేమ కథ గూర్చి చెబితే పెద్ద పుస్తకమే అవుతుంది. పెళ్లి తర్వాత సినిమాల్లో హీరో పట్టుకొంటే ఏమవుతుందో.... ముట్టుకుంటే ఏమవుతుందో అని పట్టించుకొనే రకం కాదు భరత్. ప్రేమించిన వారికి ప్రేమ గూర్చి తెలుస్తుంది. ప్రేమకు పునాది నమ్మకం. నేనేంటో ఆయనకు తెలుసు. అయినా ఆయన నన్ను షూటింగ్‌లలో ఇప్పుడు కొత్తగా చూడట్లేదుగా అని చెప్పుకొచ్చింది.

# ఎంజాయ్ చేయండి!

తెలుగు చిత్రాల్లో కనపడక పోయినా తమిళ చిత్రాల ఐటమ్ పాటల్లో రీమాసేన్ కనపడుతుంది. షూటింగ్ గ్యాప్‌లో జీవితానికీ... ఐస్‌క్రీమ్‌కు లింకు పెట్టి ఓ లాజిక్ చెప్పింది. జీవితం ఐస్‌క్రీమ్ లాంటిది. చేతిలో వున్నప్పుడే ఐస్‌క్రీమ్ హాయిగా తినేయాలి. తరువాత తిందాంలే అనుకున్నామంటే ఇదిగో ఇలా పుల్ల మిగులుతుంది. జీవితమూ... అంతే. బ్రతికున్నప్పుడే అన్ని రుచులూ చూడాలి. కాలం కూడా ఐస్ లాంటిదే. కరిగిపోతే మళ్లీ రాదు. అందుకే జీవితాన్ని ఎంజాయ్ చేయమంటుంది రీమాసేన్.

# నటిగా పనికిరానన్నారు!

తెలుగు పరిశ్రమలో వున్న హీరోయిన్లలో ఇలియానాకు మంచి డిమాండ్ వుంది. అదేమిటో గానీ 'జల్సా' చిత్రంలో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆమెను అంత బాగా చూపలేకపోయాడు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనను వచ్చిన ఆమెను గ్లామర్ రహస్యం చెప్పమన్నాను. దీనికి స్పందిస్తూ ఎప్పుడూ హ్యాపీగా వుండటానికి ప్రయత్నిస్తాను. బాగా ఆనందం కలిగినప్పుడు డ్యాన్స్ చేస్తాను. సంగీతం వింటాను. ఏదైనా బాధ కలిగిన సందర్భం వస్తే ఎక్కువగా ఒంటరిగా వుండడానికి ఇష్టపడతాను. మరీ బాధ కలిగితే ఏడుపు కూడా వస్తుంది. కంట్రోల్ చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. నా మొదటి చిత్రం షూటింగ్‌లో చాలా మంది నాకు నటన రాదన్నారు. నిజంగా నాకా సమయంలో బాధ కలిగింది. ఈ విషయాన్ని ఛాలెంజ్‌గా తీసుకొని ఆత్మ విశ్వాసంతో నటనను మెరుగుపర్చుకొన్నానని చెప్పుకొచ్చింది ఇలియానా.



# హీరోయిన్ల డ్రస్సులు బాగోలేవు

హీరోయిన్ మీరాజాస్మిన్ మళయాళీ అయినా కట్టు, బొట్టుతో చూస్తే తెలుగమ్మాయిలా వుంటుంది. ప్రస్తుతం తెలుగులో మా ఆయన చంటి పిల్లాడు, గోరింటాకు చిత్రాల్లో నటిస్తుంది. గోరింటాకు షూటింగ్ గ్యాప్‌లో పిచ్చాపాటీగా మాట్లాడుతూ సినిమాల్లోకి వస్తానని నేనెప్పుడూ అనుకోలేదు. ఇదంతా అదృష్టంగా భావిస్తున్నానంది. నేను కుటుంబపరంగా కనపడే హీరోయిన్ల పాత్రలే పోషిస్తా. ఇలాగైతే అవకాశాలు వస్తాయా? పోటీలో నిలబడగలనా? అనే విషయాలు తాను పట్టించుకోనంది. ఇప్పటి సినిమా హీరోయిన్లు వేసుకొనే డ్రస్సులు బాగాలేవు. హీరోయిన్లు వేసుకొంటున్న డ్రస్సులు బయట ఎవరైనా వేసుకొంటున్నారా? అచ్చు తెలుగు అమ్మాయినే చూడండి. ఎప్పుడూ నిండైన వస్త్రధారణతో.... పొడవాటి జడతో చూడముచ్చటగా కనిపిస్తారు. తానూ అదే విధంగా వుండాలని ఆశపడుతున్నట్లు చెప్పుకొచ్చింది.





# జియాకు ఛాన్స్!

నిశ్శబ్ద్ చిత్రంలో అరవైఏళ్ల అమితాబ్‌ను ప్రేమలో దింపి అందాలతో యువ ప్రేక్షకులను అలరించిన హీరోయిన్ జియాఖాన్ అందరికీ గుర్తుండే వుంటుంది. ఈ సినిమాతో ఆమెకు పేరైతే వచ్చింది కానీ అవకాశాలు రాలేదు. సినిమాల కోసం గ్లామర్ ప్రదర్శన మోతాదు పెంచడానికి కూడా 'సై' అంది. అయినా ఫలితం లేదు. కానీ ఈ మధ్య షాహిద్‌కపూర్ సరసన నటించే అవకాశం కొట్టేసింది. అది నేరుగా రాలేదు. కత్రినాకైఫ్ కాదంటే ఆ స్థానంలో జియా సెటిలయ్యింది. కెన్ ఘోష్ దర్శకత్వంలో నిర్మించనున్న ఈ చిత్రంలో ముందు కత్రినానే ఎంచుకున్నారు. నాలుగు కోట్ల రూపాయల రెమ్యునరేషన్ చెల్లించేందుకు ఒప్పందాలు కూడా జరిగాయి. డేట్లు కుదరడం లేదనే సరికి జియాను ఎంచుకొన్నారు. షాహిద్ సరసన అనే సరికి జియా ఎగిరి గంతేసిందట. ఈ సినిమాతో తన కెరీర్ ఊపందుకుంటుందనే కలలు కంటుంది.

